# గ్రామసభ-నిర్వహణ-నియామావళి



శ్రీ సి.హెచ్. బాల వసుధర్, ఫ్యాకల్టీ మెంబర్
విస్తరణ శిక్షణా కేంద్రం, బాపట్ల

# గ్రామ సభ

## రాజ్యాంగములోని 243 (A) అధికరణ, పంచాయతీ రాజ్ చట్టం లోని సెక్షన్ 6, G .O. M s. no 367, Dt 28-08-1998

- వికేంద్రీకృత ప్రజాస్వామ్య వ్యవస్థకు గ్రామసభ పునాది వంటిది.
- రాజ్యాంగ బద్ధమైనది (ఆర్టికల్ 243A)
- ప్రజాస్వామ్య వ్యవస్థ లో ప్రజలే నేరుగా పాలు పంచుకొనే వేదిక
- 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా భారత దేశ పౌరులకు ఈ అవకాశము కల్పించబడినది
- సంబంధిత శాఖల పనితీరు లో పారదర్శకతకు, జవాబుదారీతనానికి మరియు సామాజిక ఆడిట్ జరపడానికి గ్రామ సభ ఒక వేదికగా వుంటుంది .
- ప్రణాళికల అమలు, అభివృద్ధి పనుల ఎంపికకు , వివిధ సంక్షేమ పధకాలకు అర్హుల ఎంపిక, పనుల అమలుకు కేంద్రముగా వుండును.

# గ్రామ సభ సమవేశము



# గ్రామ సభ  నిర్వహణ నియమాలు

- గ్రామములో ఓటర్స్ అందరూ  గ్రామసభ లో సభ్యులే.
- గ్రామసభను కార్యదర్శి వారు ఏర్పాటు చేస్తారు.
- సర్పంచ్ గారు  అధ్యక్షత వహిస్తారు. (సెక్షన్ 6(5))
- సూర్యోదయము తరువాత మరియు సూర్యాస్తమయము లోపు జరపాలి
- అనువైన ప్రాంతంలో జరగాలి
- రొటేషన్ పద్ధతిలో జరపాలి
- అన్ని వర్గాల వాళ్ళు పాల్గొనాలి
- అజెండా నోటిస్ 2 రోజుల ముందుగా ప్రచారం చేయాలి.

- దండోరా వేయుట, మూడుముక్క్య కూడళ్లలో నోటీస్ అంటించుట
- సచివాలయ నోటీస్ బోర్డు పై అంటించుట
- గ్రామసభకు  కోరం అంటూ ఏమి లేదు, సభ్యుల కోరిక పై గ్రామ సభ వాయిదా వేయవచ్చు
- గ్రామ సభ సభ్యులలో 10% లేదా  50 మంది వ్రాత పూర్వకముగా కోరితే  గ్రామసభ ఏర్పాటు చేయవచ్చు
- 5 రోజుల ముందుగా ఎప్పుడు, ఎందుకు అనేది తెలియజేయాలి
- సర్పంచ్ నిరాకరించినచో సభ్యులే నిబంధనల ప్రకారం జరుపుకోనుట
- గ్రామానికి చెందిన  అన్ని ముఖ్యమైన విషయాలలో గ్రామ సభ ఆమోదము తప్పని సరి

# గ్రామ సభ నిర్వహించవలసిన తేదీలు

## ప్రభుత్వ మెమో నంబరు 3806/సి.పి.ఆర్ ఆర్ఈ/ డి2/2009, తేది06-06-2011 మరియు

## జి.ఓ.యం.యస్.నెం.791,తేది: 07.11.2014 ప్రకారము గ్రామసభ సం.నకు 4 సార్లు జరపాలి.

| | |
|---|---|
| 1వ గ్రామసభ ఏప్రిల్ 14 | • గత స.రము అమలు చేసిన కార్యక్రమాలు<br>• వార్షిక జమలు, ఖర్చులు, ప్రస్తుత సం. ప్రణాళిక |
| 2 వ గ్రామసభ జూలై 1 | • వివిధ అభివృద్ధి , సంక్షేమ పధకాలకు లబ్ధిదార్ల ఎంపిక,<br>• చేపడుచున్న ప్రజా పనుల భౌతిక, ఆర్ధిక నివేదికలు |
| 3 వ గ్రామసభ అక్టోబరు 3 | • చేపట్టిన ప్రజా పనుల, సంక్షేమ పధకాల<br>• భౌతిక ఆర్ధిక, ప్రగతి నివేదికలు |
| 4వ గ్రామసభ జనవరి 2 | • చేపట్టిన కార్యక్రమాల ప్రగతి, పనితీరు ప్రభావాల మదింపు |

## గ్రామసభ నిర్వహణలో సర్పంచ్ పాత్ర

- సభకు అధ్యక్షత
- సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు
- అధిక సంఖ్యలో సభ్యులు హాజరు అయ్యేలా చర్యలు
- తీర్మానాలు మినిట్స్ లోనమోదు
- గ్రామ సభ సూచనలపై తగు చర్యలు
- APPR ACT Sec 20(ఎ) ప్రకారం తప్పని సరి గ్రామసభలు నిర్వహించక పోతే సర్పంచ్ తన పదవిని కోల్పోతాడు

# గ్రామసభ నిర్వహణలో కార్యదర్శి పాత్ర

**సమావేశానికి ముందు**

అజెండా తయారీ, నోటిసు ప్రచారము, గ్రామసభకు ఏర్పాట్లు (త్రాగునీరు, నీడ, పారిశుద్ధ్యం వగైరా)

**సభ జరుగుచున్నపుడు**

- హాజరు తీసుకోవడము.
- గ్రామపంచాయతి వివరములు తెలియచేయడము
- ఓటింగ్ లెక్కింపు,
- తీర్మానాల నమోదులో సర్పంచ్ కు సహకరించడం,
- గత సమావేశముపు చర్యలపై నివేదిక సమర్పణ

**సభ అనంతరము**

- ఉన్నతాధికారులకు నివేదిక సమర్పణ,
- గ్రామసభ తీర్మానాల అమలులో సర్పంచ్ కి సహకరించడం

## రికార్డులు:

- అజెండా రిజిష్టర్
- హాజరు రిజిష్టర్
- మినిట్స్ రిజిష్టర్

## గ్రామ సభకు హాజరుకావలసిన వారు :

- గ్రామసభ సభ్యులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, సర్పంచ్, MPTC, ZPTC, MPP, ZP ఛైర్మన్,
- MLA, MLC, MP.
- DPO, DLPO, MPDO, TALSILDAR, EO (PR & RD), గ్రామ, మండల స్థాయిలలో పనిచేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ శాఖల సిబ్బంది
- గ్రామ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛంధ సంస్థలు, పౌర సంఘాలు, CBO's.
- పంచాయతీ రాజ్ కమీషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు

# అజెండా ....

APPR ACT Sec : 6, Sub Sec : 3 ప్రకారం

- గ్రామపంచాయితీ  వార్షిక లెక్కల వివరములు, ఆడిట్ నివేదిక
- గత  సంవత్సరపు పరిపాలనా నివేదిక
- వర్తమాన సంవత్సరపు కార్యాచరణ ప్రణాళిక లేక బడ్జెట్ లో పొందుపర్చని కొత్త కార్యక్రమము
- గ్రామసభలో  గ్రామపంచాయతీ  నిర్వహిస్తున్న  ప్రజల  ముఖ్యావసరాలైన  త్రాగునీరు, పారిశుద్ధం మొదలైన అంశాలు
- ప్రస్తుతమున్న పన్నులు  పెంచుటకు, కొత్త పన్నులు విధించుట కు ప్రతిపాదనలు
- కేంద్ర, రాష్ట్ర  పథకాల కు లబ్దిదారుల ఎంపిక

GOMS NO:367 మరియు 791 ప్రకారం,

- GP కి సంబంధించిన వ్యసాయోత్పత్తి పథకాలు .
- రుణాలు వినియోగం, ప్రభుత్వపథకాలు
- గ్రామ స్వచ్ఛంధ కార్యకర్తల పనితీరు
- సహకార సంస్థల కార్యకలాపాలు
- పోరంబాకు భూములు, వివరాలు
- ఇండ్లు ఇతర స్థిరాస్తుల బదిలీ తెలిపే జాబితా
- GP కి పన్ను బకాయి పడిన వారి జాబితా
- ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు

# పెసా చట్టము

కేంద్రప్రభుత్వం 1996 సం" లో చేసిన షెడ్యూల్డ్ ప్రాంత పంచాయతీ ల విస్తరణచట్టాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కూడా కేంద్రచట్టానికి అనుగుణంగా 1998 లో APPR చట్టానికి సవరణలు చేసి సెక్షన్ 242(సి) లో ఆ ఏరియాలో గ్రామసభలకు విశేషమైన అధికారాలు సంక్రమింపచేసినది .

1.అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అమలు, సహజవనరుల యాజమాన్యము పై హక్కులు కల్పించడము

2 చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్య హక్కులు ఇవ్వడం

3. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడేందుకు గ్రామసభకు అధికారాలు ఇవ్వబడ్డాయి.

4 సదరు ఏరియాలో గ్రామపంచాయతీల ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం అమలు చేసే ప్రణాళికలు, కార్యక్రమాలు తప్పక గ్రామసభ ఆమోదం పొందాలి

5 గ్రామ పంచాయతీ ద్వారా అమలు చేయబడిన అభివృద్ధి కార్యక్రమాల నిధుల వినియోగానికి సంబంధించిన ధ్రువపత్రాలు గ్రామసభ నుండి ఆమోదం పొందాలి.

# గ్రామసభలో

## సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్స్ పాత్ర

సచివాలయ సిబ్బంది తమ శాఖలకు చెందిన ముందస్తుగా తయారు చేసుకున్న పూర్తి సమాచారముతో, ప్రజలకు వారు అందిస్తున్న సేవల వివరములు, లబ్ధిదారుల వివరములు, స్పందన పిటిషన్స్ పరిష్కారములతో సభకు హాజరు కావాలి. వాలంటీర్లు వారి సేవల వివరములతో హాజరు కావాలి. గ్రామస్తుల నుండి తమ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించాలి.

## పంచాయతీల విస్తరణ అధికారి పాత్ర (EOPR&RD) (G O MS NO 410, PR &RD )E (4) Dt.28-12-2011

గ్రామసభ ల నిర్వహణ పై పర్యవేక్షణాధికారము EOPR&RD వారికి అప్పగించారు. గ్రామసభ కు మండల అధికారులు అందరూ హాజరగుటకు వీలుగా గ్రామ సభ తేది నుండి వారము రోజులలోగా ప్రతి గ్రామము లో గ్రామ సభ జరిగేటట్లు షెడ్యూల్ వేసి అందరికి సమాచారము ఇవ్వాలి. సభలకు హాజరు అయి రికార్డ్స్ సక్రముముగా నిర్వహింపబడేటట్లు చూడాలి.

## SHG’s మరియు ఇతర సంఘాల పాత్ర :

గ్రామములో వున్న SHG’s, స్వచ్ఛంధ సంఘాలు, CBO’s, VO’s వారు గుర్తించిన ప్రజల యొక్క అవసరాలు, సమస్యలు గ్రామసభ దృష్టికి తీసుకురావాలి

## ప్రజాప్రతినిధుల పాత్ర :

ప్రజా ప్రతినిధులు సమస్యలను మండల , జిల్లా స్థాయి కి తీసుకు వెళ్ళకుండా అక్కడే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



గ్రామ సభ
ప్రజా సాధికారత
రాజ్యాంగంలోని 11వ షెడ్యూలులో స్థానిక ప్రభుత్వాలకు కేటాయించిన 29 అంశములు
గ్రామ పంచాయితీ కార్యాలయము
గ్రామ పంచాయితీ
గ్రామ సభకు, గ్రామస్థాయి అధికారులు అందరు జవాబుదారులే

## గ్రామ సభలు  సరిగా నిర్వహించక పోవడానికి కారణం :

స్థానిక ప్రజా ప్రతినిధులకు అవగాహన లేకపోవడం,

గ్రామ సభ నిర్వహణ సమాచారం ప్రజలకు ముందుగా తెలియకపోవడం,

గ్రామ సభకు హాజరైతే చేకూరే లబ్ధి పై ప్రజలకు అవగాహన లేకపోవడం.



# Thank You

శ్రీమతి యస్. పద్మారాణి, విస్తరణ శిక్షణా కేంద్రం, శ్రీకాళహస్తి – 9492176183

శ్రీ సి.హెచ్. బాల వసుధర్, విస్తరణ శిక్షణా కేంద్రం, బాపట్ల – 7780396421

శ్రీ యం.యస్.యన్. రెడ్డి  ఫ్యాకల్టీ మెంబర్, సామర్లకోట. - 9866291634